
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

పంపుటి : 1 | సంచిక : 23 | ఒంగోలు | గురువారం 25-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళీ | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## దేవి నవరాత్రుల్లో 4వ రోజు



కాత్యాయని దేవి

## నీతీశ్‌ను బీజేపీ మానసికంగా రిటైర్ చేసింది



**మోదీ 'అవినీతి పాలన' ముగింపునకు అదే నాంది: ఖర్గే**

**బిహార్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్- మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?ను బీజేపీ నాయకత్వం మానసికంగా పదవీ విరమణ చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. అది బాధ్యతగా భావిస్తుందని వ్యాఖ్యానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ అవినీతి పాలన ముగింపునకు నాంది

మిగతా 2లో

## ప్రతీ ఇంటికీ 15 వేలు.. బీజేపీ లాజిక్ రివర్స్ !




**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల వేళ బీజేపీ రెండవ తరం జీఎస్టీ ఆదా ఉత్సవాలను జరుపుకుంటోంది. ప్రస్తుతం బీజేపీ మొత్తం అంతా దీని మీదనే ఫోకస్ పెట్టింది. టాప్ టూ బాటమ్ నాయకులు పార్టీ శ్రేణులు అంతా దీని మీదనే పీక్స్ లో ప్రచారం చేస్తున్నారు. దసరా పండుగను దీపావళితో కలిపి ముందే ప్రతీ పేదింటి ముంగిటకు చేర్చామని బీజేపీ పెద్దలు చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇక నరేంద్ర మోడీ అయితే ఈ విషయం మీద పబ్లిక్ మీటింగ్స్ లో మాట్లాడుతూనే జాతిని

మిగతా 2లో

### చిత్తూరుకు
## కొత్త యూనివర్సిటీ

**మండలానికి ఒక జూనియర్ కళాశాల :లోకేశ్ చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు**



**చిత్తూరు, ప్రజలకు చేరువ :** చిత్తూరు జిల్లాలో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రావు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో ద్రవిడియన్ యూనివర్సిటీ, ప్రైవేటు రంగంలో అపోలో యూనివర్సిటీ మాత్రమే ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హామీ మేరకు జిల్లాకు ఒక ప్రభుత్వ లేదా ప్రైవేటు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ద్రవిడియన్ యూనివర్సిటీ ప్రధానంగా భాషాపరమైన విశ్వవిద్యాలయమే కావడంతో, చిత్తూరుకు ప్రత్యేకంగా వేరే యూనివర్సిటీ అవసరం ఉందని లోకేశ్ చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

**తునిలో విద్యా సదుపాయాల మెరుగుదల:** తుని నియోజకవర్గం తొండంగి మండలంలోని రావికంపాడు హైస్కూలును జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య చేసిన విజ్ఞప్తిపై మంత్రి స్పందించారు. గత ప్రభుత్వ కాలంలో జూనియర్ కళాశాలలు నిర్వీర్యం అయ్యాయని

మిగతా 2లో



### 5 వేల గ్రామాల్లో
# శ్రీవారి ఆలయాలు

**నిత్యాన్నదాన పథకం : సీఎం చంద్రబాబు**

**తిరుపతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ఆలయాల్లో నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమలలోని బేడీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం వెండి పళ్లెంలో పట్టు వస్త్రాలు తీసుకుని శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడారు.

**అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు :** దాదాపు 5వేల గ్రామాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించాలని సీఎం చంద్రబాబు టీటీడీ బోర్డుకు సూచించారు. "అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు ఉండాలి. ప్రపంచంలో హిందువులు ఉండే అన్ని ప్రాంతాల్లో స్వామి వారి ఆలయాలు నిర్మించాల్సిన అవసరముంది. 17 లక్షల మంది శ్రీవారి సేవకులు ఉన్నారు. బ్రహ్మోత్సవాల్లో 14 సార్లు పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం భగవంతుడు నాకు కల్పించారు. చిన్నప్పటి నుంచీ వేంకటేశ్వరస్వామిని చూస్తూనే పెరిగా. నాకు ఎలాంటి కష్టం వచ్చినా ఆయనే ఆదుకున్నారు. శ్రీవారి దయ వల్లే ఎవరికైనా శాంతి, సౌభాగ్యం" అని సీఎం అన్నారు. మంత్రి నారా లోకేశ్ దంపతులు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు, పలువురు ఎమ్మెల్యేలు సీఎం వెంట ఉన్నారు.

**వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ రోజు సాయంత్రం ధ్వజారోహణతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా శ్రీవారి వాహన సేవలను ప్రారంభించారు. తొలిరోజు పెద శేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి తిరుమల మాడవీధుల్లో విహరించారు.

**తొలిరోజు పెద శేషవాహన ఉత్సవం :** కలియుగ వైకుంఠ నాథుడు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు జరిగే పండుగే పెద శేషవాహన ఉత్సవం. ఆద్యంతం

మిగతా 2లో

### ఉప్పాడ మత్స్యకారుల సమస్యల
## పరిష్కారానికి కమిటీ

**డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్**



**ఉప్పాడ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** ంకాకినాడ జిల్లా ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనని పవన్? కళ్యాణ్? తెలిపారు. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నట్లు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించినట్లు వివరించారు.

**సమస్యల పరిష్కారానికి కమిటీ :** కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని ఆయన తెలిపారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా

మిగతా 2లో

## అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకిద్దాం

**కరపత్రాలు పంపిణీ చేసిన సిపిఎం నాయకులు**



**పిసిపల్లి /కనిగిరి ప్రజలకు చేరువ :** అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వివిధ దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని సిపిఎం పార్టీ నాయకులు మహేష్ అన్నారు .మన దేశ వ్యవసాయ రంగాన్ని పారిశ్రామికోత్పత్తి,సేవా రంగాన్ని దెబ్బతీస్తుంది తెలిపారు.ట్రంప్





**కనిగిరి, ప్రజలకు చేరువ :** మంగళవారం అర్ధరాత్రి సమయంలో కనిగిరి పట్టణంలో పలు వాహనాలను హనుమంతునిపాడు ఎస్సై కె. మాధవరావు పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.కనిగిరి నుండి నెల్లూరు, కందుకూరు, కడప, కంభం వైపు వెళ్లే పలువాహనదారుల లైసెన్స్ ను తనిఖీ చేశారు.అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం సాయంత్రం కనిగిరి వేములపాడు రహదారిలో పలు ద్విచక్ర వాహనాలను తనిఖీచేశారు. ఈతనిఖిలల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు: మంత్రి నాదెండ్ల**

**రేషన్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :

పేదలకు అందించే చౌక బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పౌర సరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు

మిగతా 2లో

### నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయం
## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**కనిగిరి సమస్యలపై రెండవసారి గళం విప్పిన ఎమ్మెల్యే ముక్కు**

**దొరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే**



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** .ప్రజలు ఓట్లు వేశారు పదవి వచ్చింది సమావేశాలకు వెళ్తున్నాం గ్రామాల్లో పర్యటిస్తున్నాం ఇక చాలు... అనుకునే నేటి సమాజంలో ప్రజలు ఏ లక్ష్యంతో ఓట్లు వేసి గెలిపించారో వారి లక్ష్యాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా , నియోజకవర్గ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. పేరులోనే ఉగ్రం, మనసేమో తేనీయం అనక తప్పదు. కనిగిరిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కంకణం కట్టుకున్న ఎమ్మెల్యే అసెంబ్లీలో వరుసగా రెండోసారి కనిగిరి సమస్యలపై గళమెత్తారు.మొదటగా ప్రభుత్వాస్పత్రిల పరిస్థితి, డాక్టర్ల కొరత పై మాట్లాడగా రెండవ రోజు కనిగిరి దొరువు సమస్యపై మాట్లాడి కనిగిరి ప్రాంత అభివృద్ధికి నిబద్ధత చాటుకున్నారు. గ్రీనరీ & బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎనర్జీ ద్వారా గతంలో టెండర్ పిలిచారు. ఈ టెండర్‌ను సాయి ఏజెన్సీ అనే సంస్థకు అప్పగించినప్పటికీ, ఒక్క పని కూడా జరగలేదు.దొరువు పరిస్థితికి సంబంధించిన ఫోటోలు సంబంధిత నివేదిక మునిసిపల్ మంత్రి నారాయణకు సమర్పించనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.కనిగిరి ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, దొరువు మరమ్మత్తులకు తిరిగి నిధులు మంజూరు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శాసనసభ సాక్షిగా విజ్ఞప్తి చేశారు.

ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## మణిపూర్ పాపాల భైరవులు

గత పక్షం రోజులుగా వార్తా జగత్తులో రెండు అంశాలకు ఎనలేని ప్రాధాన్యం లభిస్తోంది. ఒకటి ప్రపంచ కప్ క్రికెట్‌లో రెండు హమాస్ భీకర దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయిల్ పాల్పడుతున్న అమానుషాలు. మొదటిదానికి ఆనందపడుతూ రెండో దానికి బాధపడుతూ కొనసాగుతున్న విషాదం నొకదాన్ని మనం మరచిపోయాము. మణిపూర్‌లో ఆరు నెలల క్రితం ప్రారంభమైన జాతుల ఘర్షణ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అక్కడ జాతుల సంక్షోభం ప్రజ్వరిల్లిన కొద్ది వారాల అనంతరం ఇదే కాలమ్‌లో నేను దాని గురించి రాశాను. ఆ ఈశాన్య భారత రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి తీవ్రతను మనం గుర్తించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పాను. నా వ్యాఖ్యపై ఒక పరిశీలకుడు ఇలా ప్రతిస్పందించాడు: 'బీజేపీతో సమస్యేమిటంటే మణిపూర్‌ను ఒక జాతీయ సంక్షోభంగా అది పరిగణించడం లేదుబీ ఫ్రాన్స్‌లో నిరసనలను ఒక జాతీయ సంక్షోభంగా వారు విశ్వసిస్తున్నారుబీ పాకిస్థానీ మహిళ ఒకరు ఒక భారతీయుడిని వివాహం చేసుకోవడాన్ని ఒక జాతీయ సంక్షోభంగా భావిస్తున్నారుబీ బీజేపీ నాయకులు ఎవరూ సందర్శించని ఒక కుగ్రామంలో ముస్లిం యువకుడు ఒకరు ఒక హిందూ యువతిని పెళ్లి చేసుకోవడాన్ని జాతీయ సంక్షోభంగా కలవరపడుతున్నారుబీ ఒప్పెన్ హైమర్ సినిమా ఒక జాతీయ ఉపద్రవమని ఆందోళన చెందుతున్నారు'. ఇప్పుడు ఏడవ నెలలోకి ప్రవేశించిన మణిపూర్ సంక్షోభంపై మన దృష్టిని మళ్లీ కేంద్రీకరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక చరిత్రకారుడుగా నేను తొలుత మణిపూర్‌పై శ్రద్ధచూపాను. 1949లో ఆ రాష్ట్రం భారత్‌లో ఎలా విలీనమయింది, ఆ తరువాత దాని పురోగతి గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. కొన్ని సంవత్సరాల క్రితం మణిపూర్‌ను స్వయంగా సందర్శించిన అనంతరం ఆ రాష్ట్రంపై నా శ్రద్ధాసక్తులు మరింత మిక్కుటమయ్యాయి. మణిపూర్ ప్రాకృతిక శోభలు, మణిపురీల సంగీత, నాట్య సంప్రదాయాలు, మణిపురి మహిళల స్వతంత్ర వ్యక్తిత్వాలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ఆ రాష్ట్రంలోని మూడు ప్రధాన జాతులు అయిన మైటీలు, నాగాలు, కుకీల మధ్య పరస్పర సంబంధాలలోని వాస్తవాలు కూడా నా దృష్టికి వచ్చాయి. ఒక చరిత్రకారుడుగా, ఒక పర్యాటకుడుగా మైటీలు, కుకీల మధ్య ఉద్రిక్తతలు నాకు స్పష్టంగా కనిపించాయి. అయితే ఇప్పుడు ఆ ఉభయ తెగల మధ్య ఎడతెగకుండా సాగుతున్న ఘర్షణల స్థాయి, తీవ్రత మున్నెన్నడూ లేనివి. ఈ కలహాలు అనూహ్యమైనవి కూడా. ఈ ఏడాది మే మాసానికి పూర్వం కుకీలు, మైటీల మధ్య సంపూర్ణ సామరస్య సంబంధాలు ఉన్నాయని, ఇరు వర్గాలు శాంతియుత సహజీవనం చేస్తున్నాయని చెప్పగలిగే పరిస్థితులు కచ్చితంగా లేవు. కుకీలు మతపరంగా క్రైస్తవులు కాగా మైటీలలో అత్యధికులు హిందువులు. కుకీలు ఎక్కువగా కొండ ప్రాంతాలలో నివశిస్తుండగా ఇంఫాల్ లోయలో మైటీలే అత్యధికంగా ఉన్నారు. మైటీ రాజకీయవేత్తలు తమ పట్ల పోషకుల వైఖరితో వ్యవహరించడాన్ని కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కుకీలకు ఎస్‌టీలుగా గుర్తింపు ఉన్నందువల్ల ప్రభుత్వోద్యోగాలలో అత్యధిక శాతాన్ని వారు కైవసం చేసుకుంటున్నారనే ఫిర్యాదును మైటీలు ఎప్పటినుంచో చేస్తున్నారు. జాతుల మధ్య, మతాల మధ్య ఘర్షణలు మనకు కొత్త ఏమీ కాదు. నిజానికి అవి మన స్వతంత్ర భారతదేశ చరిత్రలో నిత్య పరిణామాలుగా ఉంటున్నాయి. అయినప్పటికీ ప్రస్తుతం కొనసాగుతున్న మైటీ%-%కుకీల ఘర్షణలు ఇంతకు మునుపెన్నడూ మనం కన్నవీ విన్నవీ కావు అనడంలో సందేహం లేదు. ఇరువర్గాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగతెంపులయిపోయాయి. ఈ ఘర్షణల్లో కుకీలు కొంతమేరకు తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారని స్వతంత్ర పరిశీలకులు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర అధికార పగ్గాలు చాలవరకు మైటీల చేతుల్లో ఉండడమే ఈ పరిస్థితికి కారణమని మరి చెప్పనవసరం లేదు.

మే 2023కు పూర్వం మైటీలు, కుకీల మధ్య కొంత అపనమ్మకం ఉండేదిబీ దరిమిలా ఇరు వర్గాల మధ్య సంబంధాలు పూర్తిగా విషమించాయి. ఒకప్పుడు మైటీలు, కుకీల మధ్య పరస్పర సుహృద్భావం వర్ధిల్లేది. ఆ మంచి రోజుల్లో కుకీలు ఇంఫాల్ లోయలో నిశ్చింతగా తమ బతుకులను శోభితం చేసుకునేవారుబీ మైటీలు పర్వత ప్రాంతాలలో పరిభ్రమిస్తుండేవారు. ఇప్పుడు ఉభయ తెగలు ఎడమొఖం పెడమొఖం అయిపోయాయి. కుకీలు లోయ ప్రాంతాల నుంచి వెళ్లిపోతున్నారుబీ మైటీలు కొండల నుంచి వెనక్కి వచ్చేస్తున్నారు. మణిపూర్ బతుకులు ఛిద్రమైపోయాయి. ఈ విషాదానికి (చాలా తక్కువ మాట!) ప్రధాన బాధ్యత ముగ్గురు వ్యక్తులది. మొదటి వ్యక్తి మణిపూర్ ముఖ్యమంత్రి. సమ దృక్పథంతో పాలించవలసిన ఈ పెద్ద మనిషి మైటీల పక్షపాతి. తన సొంత వర్గం పట్ల ఆయనకు వల్లమాలిన అభిమానం. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నాయకత్వంలోని మణిపూర్ ప్రభుత్వ భావజాల పాక్షికత్వానికి సరిసమానమైనది ఆ సర్కార్ పాలనా అసమర్థత. మణిపూర్‌లో కొనసాగుతోన్న బీభత్సానికి రెండో బాధ్యుడు కేంద్ర హోం మంత్రి. హింసాకాండ ఉధృతమైన వేళ ఈ అమాత్య మహాశయుడు మణిపూర్‌కు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. అరాచకాలను అరికట్టేందుకు ఆయన చేసిన దేమిటి? స్వల్పం, చాలా చాలా స్వల్పం. తన సమయాన్ని, శక్తియుక్తులను పూర్తిగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ఓటర్ల మధ్య చీలికలు సృష్టించి, విపక్షాలను చిత్తుచేయడంపైనే కేంద్రీకరించారు. సరే, మూడో బాధ్యుడు ప్రధానమంత్రి. ఈ మహా పెద్ద మనిషి మణిపూర్‌ను ఇంతవరకు సందర్శించనే లేదు! సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఏం చేయకుండా ఉండాలో అది చేసేందుకు ముఖ్యమంత్రి, కేంద్ర హోం మంత్రికి పూర్తి స్వేచ్ఛనిస్తున్నారు. మణిపురీలు మన సహోదర భారతీయులు కాదూ? మరి, కనీవినీ ఎరుగని సంక్షోభంలో మైటీలు, కుకీలు కొట్టుమిట్టాడుతున్నవేళ వారి పట్ల ప్రధానమంత్రికి ఎందుకీ ఉదాసీనత భారత ప్రధానమంత్రికి ఇది తగునా? నరేంద్ర మోదీ తక్షణమే మణిపూర్ వెళ్లాలి. ఇంఫాల్ లోయను, కొండ ప్రాంతాలను సందర్శించాలి. ఆయన అలా చేస్తే ప్రధానమంత్రి తమ శ్రేయస్సు పట్ల శ్రద్ధ చూపుతున్నారనే భరోసా మణిపురీలకు కలుగుతుంది. ప్రధానమంత్రి చొరవ, మైటీల, కుకీల నాయకుల మధ్య చర్చలకు ఆస్కారం కల్పిస్తుంది. సంభావ్య సామాజిక సామరస్య సాధనకు అది మొదటి అడుగు అవుతుంది. మైటీల ప్రయోజనాల పరిరక్షణకే ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఎందుకు ప్రాధాన్యమిస్తున్నారు? తన పదవిని కాపాడుకోవడమే, బహుశా, ఆయన లక్ష్యమై ఉంటుంది. అయితే అమిత్ షా, నరేంద్ర మోదీలు మణిపురీల శ్రేయస్సును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? తమ నైతిక బాధ్యతను అనైతికంగా విస్మరించడమెందుకని? ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు ఉద్వాసన చెప్పడం%-%సంక్షోభ పరిష్కారానికి విధిగా చేపట్టవలసిన మొదటి చర్య%-%పై తాత్సారం చేయడం తమ రాజకీయ దౌర్బల్యాన్ని అంగీకరించడమే కాదూ? కుకీల ప్రయోజనాలను కాపాడడంపై శీత కన్ను వేయడం ద్వారా 2024 సార్వత్రిక ఎన్నికలలో హిందూ ఓటును మరింత సంఘటితం చేసుకోవడానికేనా? లేక పాలనాపరమైన అసమర్థతా అది? మోదీ, షాలకు సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ ఆదర్శప్రాయుడు. ఆ ఉక్కుమనిషి అడుగుజాడల్లో తాము నడుస్తున్నామని ఇరువురు తరచు చెప్పుకుంటారు. అయితే సర్దార్ పటేల్ పాలనా దక్షత, ప్రజల పట్ల ఆయన సహానుభూతి నరేంద్ర మోదీ, అమిత్ షాలలో పూర్తిగా కొరవడలేదూ? ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ తన వార్షిక విజయదశమి ప్రసంగంలో మణిపూర్ అంశాన్ని ప్రస్తావించారు. 'సుదీర్ఘ కాలంగా కలసిమెలసి జీవిస్తున్న మైటీలు, కుకీలు ఇప్పుడు ఎందుకు పరస్పర అంతానికి కత్తులు దూసుకుంటున్నారు? ఈ ఘర్షణల నుంచి లబ్ధి పొందేది ఎవరు? మణిపూర్ చిచ్చుకు బాహ్య శక్తులే కారణమా? శక్తిమంతమైన ప్రభుత్వమున్నది. కేంద్ర హోం మంత్రి ఆ రాష్ట్రాన్ని సందర్శించారు. అయినప్పటికీ అక్కడ తరచు ఏదో ఒక విషాద ఘటన చోటుచేసుంటోంది. అగ్నిని రగిలించిందెవరు? ఆ అగ్నికి ఆజ్యం పోస్తున్నదెవరు?' మోహన్ భాగవత్ ప్రసంగానికి ముందు, తరువాత కూడా మణిపూర్ సంక్షోభంలో విదేశీ శక్తుల ప్రమేయమున్నదన్న మాటను సామాజిక మాధ్యమాలలో హిందూత్వ శక్తులు బాగా ప్రచారం చేశాయి. కుకీలు క్రైస్తవులు అయినందున నిజమైన భారతీయులు కాదని, హిందూ మతస్థులు అయిన మైటీలే విశ్వసనీయమైన దేశభక్తులు అని వ్యాఖ్యానిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## నీతీశ్‌ను బీజేపీ మానసికంగా రిటైర్ చేసింది

పలుకుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు పట్నాలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రారంభోపన్యాసంలో పలు వ్యాఖ్యలు చేశారు. ఖర్గే అధ్యక్షతన పట్నాలోని సదాకత్ ఆశ్రమంలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్య నేతలు హాజరయ్యారు. స్వాతంత్ర్యం తర్వాత బిహార్‌లో సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే మన ఓటరు జాబితాను అధికారికంగా ట్యాంపర్ చేస్తున్న వేళ మన రాజ్యాంగాన్ని, ప్రజస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి సమయంలో బిహార్‌లో సమావేశాన్ని నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు.

**ఆ హక్కు కల్పించారు! :** మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం వల్లే మన దేశం అంతర్జాతీయంగా సమస్యలు ఖర్గే దుయ్యబట్టారు. ఎవరినైతే ప్రధాని తన స్నేహితులుగా చెబుతున్నారో వారే ఇప్పుడు భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని ఆరోపించారు. సరిగ్గా 85 సంవత్సరాల క్రితం, రామ్‌గఢ్ సమావేశంలో మొదటి రాజ్యాంగ ప్రతిపాదనను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేసుకున్నార. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా పలువురు కలిసి దేశ పౌరులకు "ఒక వ్యక్తి, ఒక ఓటు" హక్కును కల్పించారని ఆయన పేర్కొన్నారు.

**సమాధానాలకు బదులు అఫిడవిట్లు! :** ప్రజాస్వామ్యానికి పునాది నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలు అని తెలిపారు. కానీ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత గురించి నేడు తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి బదులుగా, ఈసీ అఫిడవిట్లను డిమాండ్ చేస్తోందని తెలిపారు. లక్షలాది మంది ప్రజల ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని, బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రస్తావిస్తూ ఆరోపించారు.

రాహుల్ గాంధీకి బహిరంగ మద్దతు : ఓటు దొంగతనం అంటే దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, బలహీనులు, పేదలకు చెందిన రేషన్లు, పెన్షన్లు, మందులు, పిల్లల స్కాలర్‌షిప్‌లు, పరీక్ష ఫీజులను దొంగిలించమేనని విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' బిహార్ ప్రజలలో అవగాహన పెంచిందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతుగా నిలిచారని ఆయన అన్నారు.

అప్పుడు మేం చెప్పిందే ఇప్పుడు!

ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుని బలహీనపరచడం వంటి అనేక సమస్యలతో భారత్ పోరాడుతోందని ఖర్గే ఆరోపించారు. "2 కోట్ల ఉద్యోగాల హామీ ఇంకా నెరవేరలేదు. యువత ఉపాధి లేకుండా తిరుగుతున్నారు. నోట్ల రద్దు, %+ూ% వ్యవస్థను పట్టాలు తప్పాయి. ఎనిమిది సంవత్సరాల తర్వాత, ప్రధానమంత్రి తన తప్పును గ్రహించారు. ఇప్పుడు, కాంగ్రెస్ పార్టీ మొదటి రోజు నుంచి డిమాండ్ చేస్తున్న అదే సంస్కరణలను %+ూ%లో ప్రవేశపెట్టారు" అని ఖర్గే తెలిపారు. "మోదీజీ మహాత్మా గాంధీ 100 ఏళ్ల నాటి 'స్వదేశీ' మంత్రాన్ని గుర్తు చేసుకుంటున్నారు, దీనిని కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారిని ఓడించడానికి ఉపయోగించింది. మరోవైపు, చైనాకు బహిరంగంగా ఎర్ర తివాచీలు పరుస్తున్నారు. గత ఐదు సంవత్సరాలలో చైనా నుంచి మన దిగుమతులు రెట్టింపు అయ్యాయి" అని ఆయన అన్నారు.

డబుల్ ఇంజిన్ ఖాళీగా!

నితీశ్ కుమార్‌కు తిరిగి మద్దతు ఇవ్వడం ద్వారా బీజేపీ జనవరి 2024లో %చీణూూ% ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. "నితీష్ ప్రభుత్వం అభివృద్ధికి హామీ ఇచ్చింది, కానీ బిహార్ ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉంది. కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ లేకుండా 'డబుల్ ఇంజిన్' ఖాళీగా ఉంది. నిరుద్యోగిత రేటు 15 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఏటా లక్షలాది మంది యువత వలస వెళుతున్నారు. నియామకాల కుంభకోణం కారణంగా యువకులు వీధుల్లో నిరసనలు తెలుపుతున్నారు. పోలీసుల లాఠీచార్జీని ఎదుర్కొంటున్నారు" అని తెలిపారు. "బిహార్‌లో రైతుల పరిస్థితి బహుశా దేశంలోనే అత్యంత దారుణంగా ఉంది. ప్రతి సంవత్సరం కోసి, గండక్ నదుల వరదల కారణంగా లక్షలాది మంది ప్రజలు నష్టపోతున్నారు. వరద నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనడానికి ఇది నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు. బిహార్ చక్కెర పరిశ్రమను పునరుజ్జీవింపజేస్తామని ప్రధానమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇచ్చారని, పదేళ్ల తర్వాత కూడా ఆయన హామీ నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశం ఉంది.

## ప్రతీ ఇంటికీ 15 వేలు

ఉద్దేశించి ప్రత్యేకంగా సందేశం ఇచ్చారు. అంతే కాదు దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. బీజేపీ నాయకులు అయితే ప్రతీ నట్టింట బీజేపీ ఆదా చేసిన ఆదాయం ఎంతో లెక్క కట్టి మరీ వివరిస్తున్నారు.

**అదుపూ పొదుపూ మీదే :** ప్రతీ సామాన్యుడి జేబులో నుంచి నెలలో పోయే పదిహేను వేల మొత్తాన్ని అలాగే పర్సులో ఉంచేశామని కాషాయం నేతలు అంటున్నారు. ఖర్చు పెట్టాల్సిన సొమ్ము ఇంటి గడప దాటలేదు అంటే పేదలకు మధ్యతరగతి వర్గాలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా కాకపోయినా పరోక్షంగా ఇస్తున్న అద్భుతమైన నగదు బదిలీ కానుకే కదా ఇది అని విశ్లేషించి మరీ చెబుతున్నారు. దాంతో బడ్జెట్ పద్మనాభాలు అంతా అవును సుమీ అనుకోవడమూ మొదలెట్టారు. జేబులు తడుముకోవడమూ ఒకటికి పదిసార్లు చేస్తూ బరువు బాగానే ఉందా లేదా అని టెస్ట్ చేసుకుంటున్నారు.

**లాభమెంతో తేలలేదు కానీ :** అయితే పాలు ఉత్పత్తుల విషయంలో తగ్గుదల ఉంటుందని 22 నుంచే అమలు అవుతుందని భావించిన సగటు జీవి కి తెల్లవారుతూనే తొలి షాక్ పాల ప్యాకెట్ నుంచే తగిలింది. టెట్రా ప్యాక్ లకు తప్పించి మామూలు పాల ప్యాకెట్లకు ఈ తగ్గింపు వర్తించదు అన్న సత్యాన్ని తెల్సుకున్న మీదట ఖంగు తినడం బడుగు జీవి వంతు అయింది. మార్కెట్ కి షాపింగ్ కి వెళ్తే పాత రేట్లతోనే బిల్లు బాదింది. దాంతో ఏమిటిది అంటే కొత్త రేట్లు కొత్త సరుకుతోనే అన్న సమాధానంతో మరో షాక్ ట్రీట్మెంట్ దొరికింది.

**వాటి ధరలే తగ్గాయా :** విలాస వస్తువుల ధరలే తగ్గాయని అంటున్న మాట. అంటే కార్లు బైక్స్, టీవీలు వంటివి అన్న మాట. నిత్యం తినే పప్పులో మినప్పప్పు ధర అలాగే ఉంది. జీఎస్టీ దాని మీద ఉంది. అందుకే ఇడ్లీ దోశ రెండూ ఘొల్లు మంటున్నాయి. అలాగే బ్రాండెడ్ బియ్యం ధరలు సైతం అలాగే ఉన్నాయని అంటున్నారు. మరో వైపు చూస్తే నెలకు పదిహేను వేలు ఆదా అవుతుందని ఊదరగొడుతున్నట్లుగా అంత స్థాయిలో ఆదా ఏమైనా జరుగుతోందా అన్న ధర్మ సందేహం అయితే సగటు జనాన్ని వేధిస్తోంది అంటున్నారు.

**వీటిని తగ్గించండి మహా ప్రభో :** ఇక అందరికీ నిత్యావసరాలుగా ఉన్నవి పెట్రోల్ డీజిల్, అలాగే వంట గ్యాస్. వీటిని అర్జంటుగా తగ్గిస్తే పెద్దల కాళ్ళు కడిగి పేదోళ్ళు నెత్తిన చల్లుకుంటారు కదా అని అంటున్నారు లీటర్ పెట్రోల్ యాభై చేస్తే దసరా దీపావళి ఏంటి అన్ని పండుగలూ ఇంటి ముందే కొలువుంటాయని అంటున్నారు. అలాగే బీజేపీ కేంద్రంలో గద్దెనెక్కినపుడు వంట గ్యాస్ సిలిండర్ బండ నాలుగు వందల లోపే ఉందని గుర్తు చేస్తున్నారు. అందువల్ల దానికి తగ్గిస్తే ఏ మూడు వందలుగా చేస్తే కాషాయ పెద్దలను శాశ్వతంగానే తలచుకుంటారు అని అంటున్నారు. అది కదా లాజిక్ అంటే : సరే ఇవన్నీ పక్కన పెడితే నెలకు పది హేను వెల రూపాయలు సామాన్యుడికి ఆదా చేశామని అంటున్నారు కదా. గత ఎనిమిదేళ్ళుగా నాలుగు స్లాబులతో బాదిన బాదుడుకు ప్రతీ ఇంటి నుంచి ఇంతే మొత్తం బయటకు వెళ్ళింది కదా అని గుర్తు చేస్తున్నారు. ఆ లెక్కన అయితే సామాన్యులు ఈ ఎనిమిదేళ్లలో ప్రతీ ఇంటి నుంచి ఏకంగా 13 లక్షల రూపాయలు జీఎస్టీ పన్నుల రూపంలో చెల్లించారు అనే కదా అర్థం అని రివర్స్ లో లాజిక్ గా క్వశ్చన్ చేస్తున్నారు. మరి దీనికి జవాబు చెప్పండి అని ఇండియా కూటమి నేతలు అయితే నేరుగానే నిలదీస్తున్నారు. అంతే కాదు ప్రజలకు ఆదా అవుతోంది, రాష్ట్రాలు ఇబ్బంది పడుతున్నాయి కదా వారికి నష్టపరిహారం మాటేంటి అని తెలంగాణా కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ మరో ప్రశ్నను ఎన్డీయే పెద్దలకు సంధించారు.

## చిత్తూరుకు కొత్త యూనివర్సిటీ

ప్రస్తుత ప్రభుత్వం వాటిని పునరుద్ధరిస్తూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు 40 శాతం పెరిగాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు కాంపిటీటివ్ మెటీరియల్ అందిస్తున్నామని వివరించారు. ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాల ఉండేలా నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ లక్ష్యాన్ని పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**చేనేత రంగానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం:** చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహానికి ప్రత్యేక బృందాన్ని ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు సరఫరా చేసే యూనిఫాంల తయారీ విషయంలో గతంలో చేనేత సంఘాలకు అవకాశం ఇవ్వాలనుకున్నా, వివిధ కారణాల వల్ల సాధ్యం కాలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం వేర్వేరు సంస్థల ద్వారా యూనిఫాం తయారీ జరుగుతున్నా, నాణ్యత, మన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల కొనుగోళ్లలో పారదర్శకత పెంచి, ఏటా 200 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నామని చెప్పారు. చేనేతలకు ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళగిరిలో వీవర్స్ శాల ఏర్పాటు చేశామని, కొత్త డిజైన్లు, బ్రాండింగ్, ప్రమోషన్‌పై చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఉపాధ్యాయ నియామకాల పంపిణీ: డీఎస్సీ నియామకాలపై అసెంబ్లీలో మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అడ్డుకోవడం కోసం వందకు పైగా కేసులు వేసిందని, అయినప్పటికీ వాటిని అధిగమించి విజయవంతంగా డీఎస్సీ నిర్వహించామని లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25న అమరావతి వెలగపూడిలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానిస్తూ, తమ నియోజకవర్గం పరిధిలో ఎంపికైన ఉపాధ్యాయులను అభినందించమని కోరారు. ఉపాధ్యాయ నియామకాలతో పాటు రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇలా చిత్తూరులో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు, జూనియర్ కళాశాలల అభివృద్ధి, చేనేత రంగ ప్రోత్సాహం, ఉపాధ్యాయ నియామకాలలో పారదర్శకత వంటి అంశాలపై మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనలు విద్య, చేనేత రంగాలకు కొత్త ఊపుని ఇస్తున్నాయి.

## శ్రీవారి ఆలయాలు

కన్నుల పండువగా సాగిన ఈ సేవలో శ్రీనివాసుడు శేషతల్పంపై అధిష్ఠించి దర్శనమిచ్చారు. స్వామి కొలువున్న కొండ శేషాద్రి. అందుకే తొలిరోజు పెద శేష వాహనంపై నుంచి భక్తులకు అభయ ప్రదానం చేస్తారు. విషోగ్రుడైన శేషుని అధిష్ఠించిన దేవదేవుడు మానవుల్లోని కల్మశాన్ని హరిస్తాడన్నది ఈ సేవలోని అంతరార్థం. తిరు ఆభరణాల అలంకృతుడై ఉభయ దేవేరులతో కలగలిసి వీనులవిందు చేసే మలయప్పను దర్శిస్తే సర్వపాపాలు తొలగిపోతాయనేది భక్తుల విశ్వాసం.

సీఎం చంద్రబాబు దంపతులు, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ దంపతులు, మంత్రి లోకేశ్ దంపతులు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు ఎమ్మెల్యేలు, బోర్డు సభ్యులు పెద శేష వాహన సేవలో పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి భారీ బంగారు కానుక : విశాఖకు చెందిన హిందుస్థాన్ ఎంటర్ ప్రైజెస్ ఎండీ పువ్వాడ మస్తాన్‌రావు, కుంకుమ దంపతులు తిరుమల శ్రీవారికి భారీ బంగారు కానుక అందించారు. రూ.3.86 కోట్ల విలువైన స్వర్ణ యజ్ఞోపవీతాన్ని స్వామి వారికి బహూకరించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు దాతలను అభినందించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.

## పరిష్కారానికి కమిటీ

ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు.

**సంక్షేమానికి ప్రాధాన్యం :** ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

**పిఠాపురం :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు.

## ంంబియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

చర్యలు తీసుకుంటున్నట్లు శాసన మండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. టెక్నాలజీ వాడి పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. స్మార్ట్ రైస్ కార్డులను అందించడం సహా ఈపోస్ యంత్రాలను ఆధునీకరించి అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ రైస్?ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

**రూ.5.45 కోట్ల బియ్యం పక్కదారి :** రైస్ స్మగ్లింగ్ చేస్తే పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించి అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్?ఫోర్స్?మెంట్?ను పటిష్టంగా అమలుచేస్తున్నామని తెలిపారు. అలాగే కాకినాడ పోర్ట్?లో 3, విశాఖలో 3, నెల్లూరులో 1 చెక్ పోస్టు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నామన్నారు. కైకలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్న మంత్రి, రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

**ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు :** చౌకబియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రైస్ కార్డులను ప్రజలకు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. లబ్దిదారులకు సాంకేతిక హంగులతో స్మార్ట్ కార్డులు అందించారు. క్యూఆర్? కోడ్? వంటి ప్రత్యేకతలు రూపొందించారు. దీనివల్ల రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్? తీసుకునే సదుపాయం కల్పించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకోవచ్చు :** కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70 లక్షల కార్డుదారులతో పాటు అడ్రస్ మార్పు చేసుకున్న వారికీ స్మార్ట్ కార్డులు జారీ చేశారు. క్యూఆర్ కోడ్ సహా పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ పోస్ యంత్రాలనూ ప్రభుత్వం ఆధునీకరించింది. స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిష్? గుర్తింపుతో సరకులు పంపిణీ చేసే ఏర్పాట్లు చేశారు. సరకుల పంపిణీ సమాచారం ఎప్పటికప్పుడు కేంద్ర సర్వర్?కు చేరవేసేలా రూపొందించారు. రేషన్, సరకుల పంపిణీలో అక్రమాలు వివరించడమే లక్ష్యంగా నూతన వ్యవస్థ తెచ్చినట్లు ప్రభుత్వం తెలియజేసింది.

**సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు :** స్మార్ట్ రైస్ కార్డులను ఏటీఎం కార్డు తరహాలో జేబులో ఇమిడి పోయే విధంగా ప్రభుత్వం తయారు చేసింది. ఈ స్మార్ట్ కార్డులపై ఒకవైపు రాజముద్రతో పాటు లబ్ధిదారు ఫొటో ఉండే విధంగా రూపొందించారు. మరోవైపు క్యూఆర్? కోడ్? ఉండేలా ముద్రించారు. మన సెల్?ఫోన్?లోని స్కానర్?తో స్కాన్? చేస్తే చాలు సులభంగా వివరాలు అన్ని మనమే తెలుసుకోవచ్చు. కార్డుపై ఎటువంటి రాజకీయ నాయకుల ఫొటోలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఈ స్మార్ట్ రేషన్? కార్డుల పట్ల ?ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పాదయాత్రతో జగ్గంపేట చేరుకున్న భవాని భక్తులు



**చీడికాడ, ప్రజలకి చేరువ ప్రతినిధి :** భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ మాల ధరించి పాదయాత్రతో విజయవాడ దుర్గమ్మ ఆలయానికి బయలు దేరారు భవాని భక్తులు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బ పాలెం గ్రామానికి చెందిన ఏడుగురు భవాని భక్తులు అమ్మవారి మాల ధరించి ఈనెల 22 సోమవారం ఉదయం 6.00 గ్రామం నుండి బయలుదేరు, గ్రామానికి చెందిన టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, జి సూర్యనారాయణ, తాతారావు, గౌరీ, సంతోష్, మహేష్, వాసు పాదయాత్రలో చేస్తూ బుధవారం నాటికి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట చేరుకున్నారు. ఇప్పటివరకు అమ్మవారి కృప వల్ల పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతుందని దసరా నాటికి విజయవాడ చేరుకొని మొక్కు తీర్చుకోవడం జరుగుతుందని వారు మీడియాకు తెలిపారు. అయితే మొట్టమొదటిసారిగా చీడికాడ మండలం నుండి భవాని భక్తులు పాదయాత్రలో బయలుదేరడంపై సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీ దత్త పీఠం లో దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిస్తున్నట్లు దత్తా పీఠం నిర్వాహకులు సాగర్ దత్త తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా బుదవారం 3వ రోజు కావడంతో భక్తులకు బాల అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూల అలంకరణ చేసి ఉబయదాతలు ఉదయం ఈదరా వెంకటేశ్వర్లు శ్రీమతి వెంకట నరసమ్మ సాయంత్రం ఈదర శ్రీనివాసులు జ్యోతి ల చేత అమ్మవారికి పుష్పార్చన, శ్రీ చక్ర కుంకుమార్చన, నవదుర్గల పూజ, లక్ష్మి గణపతి హెూమం, రుద్ర హెూమం చేయించడం జరిగింది. దత్తపీఠమును ప్రతిరోజు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేస్తున్నట్లు దత్త పీఠం నిర్వాహకులు సాగర్ దత్త పేర్కొన్నారు. ఈ దసరా ఉత్సవాల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు. పూజలో పాల్గొను భక్తులు 8333933313 ను సంప్రదించాలన్నారు.

## సింగమనేని పల్లెలో రాష్ట్ర సుపోసిఎల్ భారత్



**వల్లేటి వారి పాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి :** వలేటివారిపాలెం మండలం 1 సెక్టార్‌లో సింగమనేని పల్లె అంగన్వాడీ కేంద్రం లో 8వ రాష్ట్రసు పోషియల్ భారత్, సాక్ష్యం భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమం సిడిపిఓ. ఉషా రాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రుబీనా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గర్భవతులు, బాలింతలు, 3 సం లోపు పిల్లల తల్లులు, అత్తలు, మామలు, సింగమనేనిపల్లె 2 కేంద్రం వలేటివారిపాలెం, కార్యకర్తలు పద్మ, నారాయణమ్మ, రవణమ్మ. లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ర్నుబీనా మాట్లాడుతూ గర్భవతి అని తెలిసిన దగ్గర నుంచి డెలివరీ అయ్యేంత వరకు, 6నెలలు పూర్తి అయ్యేంత వరకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

## శ్రీనివాసులరెడ్డిని కలిసిన మనోజ్ కుమార్



**ఒంగోలు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** ప్రకాశం జిల్లా ఒంగోలులో బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి ని జనసేన పార్టీ కొండేపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, టంగుటూరు మండలం ప్రధాన కార్యదర్శిలు అత్యల సురేష్ బాబు, చనగర రాజేష్, పొన్నలూరు మండలం ఉపాధ్యక్షులు కర్ణ తిరుమలరెడ్డి, పొన్నలూరు మండలం నాయకులు పత్తిపాటి మాధవరావు, జరుగుమల్లి మండల కార్యదర్శి కసుకుర్తి మహర్షి, టంగుటూరు మండలం నాయకులు లింగంగుంట చంద్రవాస్, మేళం శ్రీనివాసులు, కట్టా వెంకట్రావు కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కలిశారు.

## సిఐటీయు పోరాటంతో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం

### తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకున్న కాంట్రాక్టర్

### లిఅక్రమాలకు పాల్పడిన సూపర్వైజర్ తొలగింపు

**కనిగిరి, ప్రజలకి చేరువ :** కనిగిరి ఆర్టీసీ డిపోలో వాషింగ్ స్వీపింగ్ కార్మికులుగా పనిచేస్తున్న 8 మందినీ ఆకారణంగా వేధింపులకు గురి చేయటం విధుల నుంచి సూపర్వైజర్ దమ్ము శ్రీనివాసులు తొలగించడంతోపాటు అక్రమాలకు కొంతకాలంగా పాల్పడటం జరిగింది. ఈ విషయమై సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిసి కేశవరావు ద్వారా కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు కార్మిక శాఖ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. కనిగిరి సహాయ కార్మిక అధికారి మేరీ సుజాత చొరవతో కార్మికుల సమస్యను మంగళవారం పరిష్కరించడం జరిగింది. తొలగించిన కార్మికులను విధులలోకి తిరిగి తీసుకోవడంతోపాటు, అక్రమాలకు పాల్పడిన సూపర్వైజర్ ను విధులనుంచి తొలగించేలా కొత్త సూపర్వైజర్ ను నియమించేలా కాంట్రాక్టర్ అంగీకరించడం తో సంవత్సర పరిష్కారమయ్యాయి. దీంతో కార్మిక శాఖకు సిఐటియునాయకులు,కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ



సభ్యులు పీసీ కేశవరావు, నాయకులు పి నరేంద్ర, సుధాకర్, కాంట్రాక్టర్ సయ్యద్ ఇస్మాయిల్, కార్మిక శాఖ జూనియర్ సహాయకులు ఎం రామలింగారెడ్డి, కార్మికులు వి ప్రసాద్, ఎం అడివయ్య, ఎన్ నాగేంద్రబాబు, సిహెచ్ గురవయ్య బి వేణుగోపాల్, ఎన్ ఇమ్మానియేల్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమణలను తొలగించిన మున్సిపల్ అధికారులు

### రోడ్డు మార్జిన్లు మరియు మురికి కాలువలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ కెఎల్ ఎన్ రెడ్డి

**పొదిలి, ప్రజలకి చేరువ :** బుధువారం ఉదయం పొదిలి పురపాలక సంఘ కమిషనర్ కెఎల్ ఎన్ రెడ్డి ఆద్వర్యం లోకాలేజీ రోడ్ లో రోడ్డును ఆక్రమించి షాప్ ముందు వేసిన రేకుల షెడ్ ను జేసిబి సహాయంతో తొలగించారు. కాలేజ్ దగ్గర నూతనం గా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ వారు మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి మెట్లను నిర్మించడం గమనించి వాటిని వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు.అలా తొలగించని యెడల మున్సిపల్ సిబ్బంది చేత ఆ మెట్లను తొలగించడం జరుగుతుంది



అని హెచ్చరించారు. అలాగే కాలేజ్ రోడ్ లో కరెంట్ తీగలు ను తగులుతూ విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతున్న విషయాన్ని విద్యుత్ అధికారుల ద్వారా తెలుసుకొని ఆ రోడ్ లో ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది. పట్టణంలోని పలు ప్రదేశాలను పరిశీలించిన ఆయన వ్యర్ధపదార్థాలు ఎక్కడ పడితే వెయ్యద్దని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కాలువలు, పట్టణంలోని రోడ్లను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## శనగలు క్వింటా రూ.10 వేలకు కొనుగోలు చేయాలి

### సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షులు జయంత్ బాబు

### లేదా రూ.3 వేలు బోనస్ ప్రకటించాలి.. ఏపీ రైతు సంఘం అధ్యక్షులు జుజ్జురి జయంత్ బాబు

**చీమకుర్తి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** శనగలు క్వింటా రూ.10 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం అధ్యక్షులు జుజ్జురి జయంత్ బాబు అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడు లోని కళా కేంద్రంలో రైతు సంఘం మండల కన్వీనర్ కనపర్తి సుబ్బారావు అధ్యక్షతన శనగ రైతుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలగా శనగ పంటకు గిట్టుబాటు ధరలు రాక పండిన పంట కోల్డ్ స్టోరేజీ నిల్వ ఉంటుందన్నారు. గత సంవత్సరం ఒకసారి పదివేలకు ధరలు పలికిన కొనుగోలు నామమాత్రంగానే జరిగాయి అన్నారు. కౌలు, ఇతర పెట్టుబడి ఖర్చులు పెరిగాయని, తెగుళ్ల వలన పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయని, క్వింటా శనగలు రూ.10 వేలకు అమ్ముకుంటేనే గాని గిట్టుబాటు రాని పరిస్థితి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శనగ పండించిన రైతులను ఆదుకునే చర్యలు చేపట్టకపోగా ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే సరుకుపై ఉన్న దిగుమతి సంకో 30% ఎత్తివేసాయన్నారు. దీనివల్ల ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాల నుండి శనగలు ఇబ్బడి ముబ్బడిగా దిగుమతి అవుతున్నాయన్నారు. ఫలితంగా మన శనగలు కొనే నాధుడు లేకుండా పోయి ధరలు పూర్తిగా పడిపోయాయన్నారు. ఇతర పంటలు పండించాలన్న ఇదే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. పత్తి దిగుమతులపై 11%, పామాయిల్ దిగుమతులపై 24% సుంకాలను ఎత్తివేసారన్నారు. ధాన్యం అతి తక్కువ ధరలకు కొని రైతులను ముంచేశారన్నారు. బల్లి పొగాకు పండించాలని ప్రోత్సహించిన ప్రైవేటు కంపెనీలు రైతులను నట్టేట ముంచాయన్నారు. పండించిన పొగాకు మొత్తం కొనుగోలు చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోలేదు అన్నారు. వర్జీనియా పొగాకు రైతులు లో గ్రేడ్ పొగాకు




అమ్ముడుపోక నష్టాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పంట పండించాలో దిక్కుతోచని అయోమయ స్థితిలోకి రైతాంగాన్ని ప్రభుత్వాలు నెట్టాయి అన్నారు. ఈ స్థితి నుండి బయట పడాలంటే రైతులందరూ సమైక్యంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. శనగలకు క్వింటా రూ.10 వేలు నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేదా క్వింటాకు రూ.3 వేలు బోనస్ ప్రకటించాలని కోరారు. శనగ రైతుల సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల ఆరో తేదీన ఒంగోలులోని కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో రైతులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మల్లై లింగం భవనం అధ్యక్షులు జై హనుమారెడ్డి, ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, జె వెంకటరామిరెడ్డి, పల్లకి సత్యనారాయణ రెడ్డి, నారిపెద్ది వరహాల చౌదరి, తొట్టెంపూడి శేషయ్య, చుందూరి జనార్ధన్, చుందూరి చలపతి, చింతల సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, దొడ్డవరప్పాడు, వెంకటరాజు పాలెం, మద్దిపాడు, గుండ్లపల్లి, ఘడియపూడి, నాగన్నపాలెం, రాచవారిపాలెం, మల్లవరం గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## ఘనంగా ఎంఎస్ఎస్ దినోత్సవం




కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గాంధీ మహాత్ముని 100వ జన్మదిన సందర్భంగా 1969 సంవత్సరంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె.వి.ఆర్.వి. రావు జాతీయ సేవా పథకం ప్రారంభించారని ఇప్పటికే దేశవ్యాప్తంగా 4.5 మిలియన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నమోదు కాబడి జాతిపిత మహాత్మా గాంధీ కలలను నెరవేర్చుటకు జాతీయ గ్రామీణాభివృద్ధి సామాజిక అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తున్నారని దీనిలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మొక్కలు నాటడం, పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని కొనియాడారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హజరతయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లోగో నందు కోణార్క్ లోని సూర్య దేవాలయం రథచక్రాన్ని సేవకు మారుపేరుగా ఏర్పాటు చేయడమైనదని, ఈ రథచక్రంలో నిక్షిప్తమైన 8 పోచలు దేశం కోసం 24 గంటలు సేవ చేయడం, ఎరుపు రంగును యువశక్తిగా, నీలిరంగును సేవకు చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని, కనుక దేశ రక్షణకు ,దేశ అభివృద్ధికి మరియు సమాజ సేవకు నడుం బిగించాలని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమము నందు విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని షేక్ నాగూర్ వలి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉదయగిరి ఎంపీడీవోగా శ్రీనివాసులు



**ఉదయగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** మండల కేంద్రమైన ఉద యగిరి నూతన ఎంపీ డీవోగా బి శ్రీనివాసులు బుధ వారం బాధ్యతలు స్వీకరించారు ఈయన మార్కాపురం డిప్యూటీ ఎంపీడీవో గా పని చేసిన ఆయనకు ఇటీవల పదోన్నతి లభించింది తన కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఉదయగిరి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలు తమ సమస్యలను నేరుగా తన వద్దకు వచ్చి తెలియజేయవచు అన్నారు .సమస్యల పైన వచ్చిన ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా సమాధానం చెప్తానని ఆయన అన్నారు.

## మంత్రి నిమ్మల కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు ఇతర శాసనసభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వరికుంట వెంకటేశ్వర్లు మృతి



**పొదిలి, ప్రజలకి చేరువ** పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మరియు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు బుధవారం సాయంత్రం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. పది రోజుల క్రితం నుండి బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ ఒంగోలు సంఘమిత్ర మరియు రిమ్స్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి నిలకడ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొని వచ్చారు. ఇంటికి చేరుతున్న గంటలోపు పొదిలి పట్టణంలోని స్వగృహంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు మరణించారు.. వరికుంట వెంకటేశ్వర్లు మరణం తెలుగుదేశం పార్టీకి మరియు గాండ్ల సంక్షేమ సంఘానికి తీరనిలోటని టిడిపి నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు,దాసరి గురుస్వామి, వెంకటేశ్వర్లు, పలువురు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## భూపాల్ రెడ్డి, వెంకటరెడ్డికి ఘనంగా సన్మానం టిడిపి నేతలు



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** వెలిగండ్ల మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డిని వెలిగండ్ల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఘనంగా సన్మానించా రు. రాజ్ కుమార్, అక్కి వెంకట సుబ్బయ్య,మోటాటి సుబ్బారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కారంపూడి శ్రీను, మోహన్,రఘునాధ్, దప్పిలి నారాయణ,బాలకృష్ణ, ప్రతాప్, యేసు,జానీ, ఫిలిప్, వెంకటరావు, డేవిడ్, బాబు, కొర్నెలు,జాన్ వేస్లీ, ప్రసాద్ పాల్గొన్నారు.

## శకునాలపల్లి లో స్వస్తి నారి స్వస్తిక్ పరివార్ అభియాన్



**ఉదయగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఉదయగిరి మండల పరిధిలోని శకునాలపల్లి సచివాలయం పరిధిలో గండిపాలెం ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు బుధవారం స్వస్తి నారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినీత మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య సంరక్షణ అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకువచ్చిందని అన్నారు మహిళలు కిషోర్ బాలికలకు స్కీనింగ్ రక్తపోటు మధుమేహం క్యాన్సర్ వంటి రోగులకు ముందస్తుగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు సచివాలయం పరిధిలో వానలు పౌష్టికాహారాన్ని కూరగాయలని తినుబండారాలను తోటి స్టాల్స్ నిర్వహించి వాటి గురించి చెబుతూ విటమిన్ల గురించి అవగాహన కల్పిస్తూ గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారపు జాగ్రత్తలను తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్ వెంకటేశ్వర్లు సూపర్వైజర్ వై చెన్నయ్య సిఏ అంకమ్మ ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంలో ఆశాలు అంగన్వాడి కార్యకర్తలు శకునాలపల్లె ఆదిలక్ష్మి బోడబండ్ల రత్నమ్మ కుర్రపల్లి సంఘం నాగమణి కుర్రపల్లి ఎస్సీ అనసూయ పాల్గొన్నారు.

# నర్సుపై దాడి చేసిన హిజ్రాలు అరెస్ట్



**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** పట్టణంలోని కోవూరు రోడ్డులోని హరిణి ప్రవేట్ వైద్యశాలలో నర్సుగా పని చేస్తున్న మహిళపై దాడి చేసిన నలుగురు హిజ్రాలను కందుకూరు పోలీసులు బుధవారం అరెస్ట్ చేసినట్లు కందుకూరు సీఐ షేక్ అన్వర్ భాష తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ అన్వర్ భాష మాట్లాడుతూ కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో నివాసం ఉంటున్న నలుగురు హిజ్రాలు దసరా సందర్భంగా దసరా మామూలు వసూలు చేస్తూ హరిణి ప్రవేట్ వైద్యశాలలో వెళ్ళడం జరిగిందని ఆసమయంలో వైద్యశాలలో పని చేస్తున్న నర్సు డాక్టర్ లేరు అని చెప్పి మళ్ళీ రమ్మని చెప్పడంతో ఆగ్రహించిన హిజ్రాలు గొడవకు దిగి నర్సుపై విచక్షణా రహితంగా దాడి చేయడం జరిగిందన్నారు. దాంతో నర్సు కందుకూరు పట్టణ పోలీసు స్టేషన్ లో తనపై దాడి చేసిన నలుగురు హిజ్రాలుపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 2టీమ్ లుగా ఏర్పడి దాడి చేసిన నలుగురు హిజ్రాలను ఉప్పు చెరువులోని వారి ఇంటి వద్దనే అదుపులోనికి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు చేసిన హిజ్రాలను రిమాండ్ కు పంపించడం జరుగుతుందని అని ఆయన తెలిపారు.

### దసరా సంబరమే కాదు

# జర ఇల్లు భద్రం

**కొండిపిఎస్ఐ ప్రేమ్ కుమార్**




**కొండిపి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** దసరా సంబరాలే కాదు ఇల్లు భద్రతపై కూడా ప్రజల దృష్టి సారించాలని కొండిపిఎస్ఐ ప్రేమ్ కుమార్ సూచించారు. ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం రాత్రి పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలనీ, నిర్లక్ష్యం చేయవద్దనీ, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దనీ, మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదనీ,నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలనీ.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండనీ, మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలను,ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయనీ, ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలనిఅని చెప్పాలనీ.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో విలువైన వస్తువులు బంగారం డబ్బులు ఉంచకూడదని హెచ్చరించారు.

### పుట్టిన బిడ్డకు

# ముర్రు పాలు ఎంతో శ్రేష్టకరం






**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని సీడీపీఓ ఉషారాణి సూచించారు. బుధవారం కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటివారిపాలెం మండలం చుండి 2 అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్ సునీత అధ్యక్షతన 8వ రాష్ట్రీయ పోషణమసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు సిడిపిఓ కే ఉషారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐవై సీ ఎఫ్, కాంప్లిమెంటరీ ఫీడింగు పై గర్భవతులకు బాలింతలకు 7 నుండి 3 సంవత్సరాల తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీ డీ పీ ఓ ఉషారాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే పట్టించాలన్నారు. తల్లిపాలు అమృతమైనవని, తల్లిపాలు అనేవి తల్లి ప్రేమ కల్తీ లేనివని కచ్చితంగా ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టించాలని ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారము కూడా అందించాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లో లభించే బాల సంజీవిని కిట్లు బాలామృతము కోడిగుడ్లు పాలు లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కుటుంబంలో ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబమే బాగుంటదని అన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ బాల్యం నుంచి వృద్ధుల వరకు సమతుల పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సీమంతాలు ఆరు నెలలు నిండిన బిడ్డకు అన్నప్రాసన మూడు సంవత్సరముల నిండిన బిడ్డకు అక్షరాభ్యాసం చేయడం జరిగినది. అంతేకాకుండా తల్లుల చేత న్యూట్రిషన్ ప్లేడ్జి చేయించి తల్లుల చేత ర్యాలీ చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉషారాణి, సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ రాజ్యలక్ష్మి జ్యోతి అరుణ కోటేశ్వరి అంగన్వాడి హెల్పర్స్ సుశీల,రమ తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

### ప్రత్యేక అలంకారంలో

# దర్శనమిచ్చిన మానసా దేవి



**పామూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో దసరా మహెూత్స వాలలో భాగంగా బుధవారం మూడవరోజు అమ్మవారు చంద్ర గంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వరికుం టపాడులోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కుంకుమార్చన సహస్ర దీపాలంకరణ అర్చన అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

### ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు

# దరఖాస్తులు ఆహ్వానం




**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల ప్రయోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం కొండపి మండలం కొండేపి శ్రీ సాయిరాం గ్యాస్ ఏజెన్సీ దరఖాస్తుల స్వీకరిస్తున్నారు. ఉచితంగా గ్యాస్ కొత్త కనెక్షన్ కావలసినవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకొని సాయిరాం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

### మహిళా ఆరోగ్యానికి

# వరదాయిని వైద్య శిబిరాలు




**పెట్లూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలు అమలు చేస్తూ మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్నాయి.పెట్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పరిధిలోని కొండపి ప్రభుత్వ హైస్కూల్లో స్వస్థ నారి ససక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరమ్ ఏర్పాటు చేశారు. పెట్లూరు సిహెచ్ సి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఈ క్యాంపులో పాల్గొనీ పరీక్షల నిర్వహించారు. శిబిరానికి ప్రజలు నుండి భారీ స్పందన వచ్చింది. వాతావరణం మార్పులు కారణంగా జ్వరాలువచ్చిన వారు రోగులకు బీపి థైరాయిడ్ షుగర్ ఈసీజీ రక్త పరీక్షలు నిర్వహించి నెలరోజులకు సరిపడా మందులు పంపిణీ చేసినట్లు సూపర్వైజర్ లక్ష్మీనరసింహం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సూపర్వైజర్లు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### వైసిపి విస్తృతస్థాయి సమావేశంకు

# హాజరైన ఇంచార్జి దద్దాల





**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అధ్యక్షతన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంనకు జిల్లా పార్టీ నాయకులతో కలిసి కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, గిద్దలూరు ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి,ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి,రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి , పలువురు పార్టీ నాయకులను కలిశారు.ఈ కార్యక్రమంలో సైకం ఏడుకొండలు రెడ్డి, బోడే కొండారెడ్డి పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం



**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**

అంగన్వాడీపోషక వారోత్సవాల భాగంగా కొండపి గ్రామ సచివాలయంలో చోడవరం గ్రామఅంగన్వాడీ కేంద్రంలో పోషక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భవతులు బాలింతలు పోషకవిలువ ఉన్న ఆహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని మంచి పోషక విలువైన ఆహారం తీసుకోవాలని గర్భంతో ఉన్నప్పుడు పాలు పండ్లు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని సుశీల తెలిపారు. పిల్లలను బరువు ఎత్తు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలో ఘనంగా

# ఎన్ఎస్ఎస్ దినోత్సవం




**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గాంధీ మహాత్ముని 100వ జన్మదిన సందర్భంగా 1969 సంవత్సరంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె.వి.ఆర్.వి. రావు జాతీయ సేవా పథకం ప్రారంభించారని ఇప్పటికే దేశవ్యాప్తంగా 4.5 మిలియన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నమోదు కాబడి జాతిపిత మహాత్మా గాంధీ కలలను నెరవేర్చుటకు జాతీయ గ్రామీణాభివృద్ధి సామాజిక అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తున్నారని దీనిలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మొక్కలు నాటడం, పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని కొనియాడారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హజరతయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లోగో నందు కోణార్క్ లోని సూర్య దేవాలయం రథచక్రాన్ని సేవకు మారుపేరుగా ఏర్పాటు చేయడమైనదని, ఈ రథచక్రంలో నిక్షిప్తమైన 8 పోచలు దేశం కోసం 24 గంటలు సేవ చేయడం, ఎరుపు రంగును యువశక్తిగా, నీలిరంగును సేవకు చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని, కనుక దేశ రక్షణకు ,దేశ అభివృద్ధికి సమాజ సేవకు నడుం బిగించాలని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమము లో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని శ్రీ షేక్ నాగూర్ వలి తెలిపారు.

### నవోదయ, సైనిక్ స్కూల్‌కి ఎంపికైన విద్యార్థినీ

# అభినందించిన ఎమ్మెల్యే



**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి :** నవోదయ, సైనిక పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు.స్వర్ణ రమణయ్య ఉపాధ్యాయుని వద్ద శిక్షణ తీసుకున్నపెద్దవరి మడుగు గ్రామానికి చెందిన మోతుకూరి కార్తికేయ నవోదయ సైనిక పాఠశాల (మహారాష్ట్రలో )సీటు సంపాదించి మార్కాపురం నవోదయ పాఠశాల లో బుధవారం చేరారు.కఠిన తరమైన పరీక్ష రాసి నవోదయ మరియు సైనిక్ స్కూల్ సీట్ సంపాదించిన మోతుకూరి కార్తికేయను మండల విద్యాశాఖ అధికారులు జి సంజీవ్, ఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయుడు రమణయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాత్రి పగలు , సెలవుల్లో కూడా శిక్షణ ఇవ్వడం ద్వారానే తమ కుమారుడు నవోదయ , సైనిక్ స్కూల్ సీటు సంపాదించాడని విద్యార్థి తండ్రి మోతుకూర నరసింహ రత్నకుమారి తెలియజేశారు. తమ కుమారుడు నవోదయ మరియు సైనిక్ స్కూల్ సీటు సాధించడం వలన గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ముస్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



**కనిగిరి, ప్రజలకి చేరువ :** కనిగిరిలోని కొన్ని ప్రాంతాలల్లో నీటి సమస్య ఎక్కువుగా ఉన్నదని దానిని పరిష్కారంలో భాగంగా బుధవారం కనిగిరి పట్టణంలోని బీసీ కాలనీలో బుధువారం కనిగిరి మున్సిపాల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించి ప్రజల సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు.అక్కడి ప్రజలు ప్రధానంగా నీటిసమస్య ఎక్కువుగా ఉందని తెలుపారు. ఆయన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయునన్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బోర్లలో నీరు అడుగంటి పోవడంతో తీవ్ర నీటి సమస్య నెలకొంది.దీంతో ప్రజలు గుక్కెడు నీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నీటి సమస్య శాశ్వత పరిష్కారం చేసి పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీఇచ్చారు

### స్వదేశీ వస్తువులనే వాడుదాం

# స్థానిక వ్యాపారాన్ని అభివృద్ధి చేద్దాం

**మూడో రోజు జీఎస్టీ 2.0పై ప్రజలకు అవగాహన**

**జీఎస్టీ తగ్గించడంతో స్థానికుల హర్షం**

**కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తోంది**






**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** స్వదేశీ వస్తువులనే వాడి స్థానిక వ్యాపారాన్ని అభివృద్ధి చేద్దామని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం నగరంలోని పెద్ద బజార్ ప్రాంతం డైకాస్ రోడ్డులో జీఎస్టీ 2.0పై వ్యాపారులకు, స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీ అంగళ్లు, బిరియానీ హోటళ్లకు, పండ్ల వ్యాపారుల వద్దకు వెళ్లి జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు జరుగుతున్న లబ్ధిని వివరించారు. ప్రధాని మోదీ ఎంతో ఉన్నత ఆశయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు దసరా కానుకగా దీన్ని అమలు చేస్తున్నారని చెప్పారు.వైద్యం పరంగా ఎంతో కీలకమైన ఔషధాల ధరలను కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నుంచి మినహాయించిందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. అలాగే ప్రజలకు బీమా కల్పించేదానిపై కూడా పన్నును తొలగించిందని వెల్లడించారు. పిల్లలకు ఉపయోగపడే పెన్సిళ్లు, బుక్కులు, ఇతర వస్తువులపై కూడా జీఎస్టీ లేకుండా చేసినట్లు పేర్కొన్నారు. దాంతోపాటు నిత్యం ఇళ్లలో ఉపయోగించే నిత్యావసరాల ధరలు కూడా తగ్గాయన్నారు. దీని ద్వారా ప్రతి ఇంట్లో ప్రజలకు లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఏడాదికి దాదాపు 2 లక్షల కోట్ల మేర ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాల్లో మన దేశం పరపతి పెరిగిందని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుపరిపాలన అందుతోందని అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని, పి4 ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని చెప్పారు. జీఎస్టీ ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని, వ్యాపారులు కూడా జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తున్నారన్నారు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, మంత్రిగా నారాయణను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఎంపీ సహకారంతో దగదర్తి ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కూడా త్వరగా పూర్తవుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఎండి జాకీర్ షరీఫ్, 43 డివిజన్ టిడిపి అధ్యక్షులు షేక్ జమీర్, టిడిపి మైనారిటి నాయకులు షేక్ ఫజల్ అహమద్, షేక్ హాజీ, సయ్యద్ ముజహర్, ఖాదర్ బాష, జవాద్, వినయ్, కుక్క ప్రభాకర్, మహిళా నాయకులు గౌసున్నీస, జాన్సీ పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR